రాజీవ్‌నగర్‌లో మాజీ ఎంపీటీసీ మల్లికార్జున్ కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే కేటీఆర్

పద్మనగర్‌లో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి రవి కూతురు వివాహం ఇటీవల కాగా, నూతన జంటను ఆశీర్వదిస్తున్న కేటీఆర్

సిరిసిల్లలో కేటీఆర్

- నూతన దంపతులకు ఆశీర్వాదం
- పలువురికి పరామర్శ

సిరిసిల్ల టౌన్/ సిరిసిల్ల రూరల్ 4: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ శనివారం సిరిసిల్లలో విస్తృతంగా పర్యటించారు. బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి కూతురు వివాహం ఇటీవల జరగగా, స్థానిక పద్మనగర్‌లోని వారి నివాసానికి వెళ్లి నూతన దం పతులను కేటీఆర్ ఆశీర్వదించారు. అనంతరం రాజీవ్‌నగర్‌లో మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్ కొడుకు నామకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. చంద్రంపేటలో టీ న్యూస్ రిపోర్టర్ చల్ల ప్రసాద్‌రెడ్డి తండ్రి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్యానగర్‌కు చెందిన జర్నలిస్టు మల్లికార్జున్ తల్లి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలో బీఆర్ఎస్ నేత కూర శంకర్‌రెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శంకర్‌రెడ్డి మృతికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. సారంపల్లి మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల అంజనేయులు కొడుకు వివాహం ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూ తన దంపతులను ఆశీర్వదించారు. సారంపల్లిలో ఓ వృద్ధురాలు బుచ్చమ్మ ఇల్లు లేదని వేడుకోగా తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు.

కేటీఆర్‌కు పూల మొక్క అందజేస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, చిత్రంలో మాజీ ఎంపీ వినోద్, మాజీ ఎమ్మెల్యేలు

కేటీఆర్‌కు మొక్కను అందజేసి, శుభాకాంక్షలు తెలుపుతున్న చల్మెడ

కేటీఆర్‌ను కలిసిన చల్మెడ

వేములవాడ, జనవరి 4 : బీఆర్ఎస్ కార్యనిర్వాక అధ్యక్షుడు, మాజీ మం త్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను సిరిసిల్ల క్యాంప్ కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గం ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

డ్రాలో రానివారికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పించాలి

- ఎమ్మెల్యే కేటీఆర్‌కు సీపీఎం నాయకుడు రమేశ్ వినతిపత్రం అందజేత



కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కలెక్టరేట్, జనవరి 4 : సిరిసిల్లలో డబుల్ బెడ్రూం ఇండ్ల డ్రాలో రాని వాళ్లకు, డ్రాలో వచ్చిన వాళ్లకు వెంటనే డబల్ బెడ్రూం ఇండ్లు ఇప్పించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్‌ను సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ కోరారు. ఈ మేరకు శనివారం కేటీఆర్ సిరిసిల్లకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆయనను కలిసి సీపీఎం నాయకులు మూశం రమేశ్, అన్నల్‌దాస్ గణేశ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్.. డబుల్ బెడ్రూం డ్రాలో ఎంపిక చేసిన 105 మంది లబ్ధిదారుల స్థానంలో కొత్తవారికి ఇవ్వడంతో అన్యాయం జరిగిందని, ఇల్లు పంపిణీ చేసే టైంలో శాంతినగర్‌లో ఇస్తామని చెప్పారని కేటీఆర్‌కు వివరించారు. మున్సిపల్ పాలకవర్గం నెల రోజుల క్రితం ఇంటి నంబర్ కేటాయిస్తూ ఉండాలని చెప్పారని కానీ, లబ్ధిదారులు వెళ్లి ఇంట్లో ఉంటే వారిని అధికారులు వచ్చి వెళ్లగొట్టారని, వారికి ఎక్కడ ఇస్తారు అని స్పష్టంగా చెప్పడం లేదని విన్నవించారు. అదేవిధంగా డ్రాలో రాని వారికి కలెక్టర్ కార్యాలయంలో మీ చేతుల మీద నివాస స్థలాల పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. వాటికి స్థలం చూపించమంటే అవి కూడా ఇప్పుడు పనికి రావని కలెక్టర్ చెప్పారని వివరించారు. దీంతో కేటీఆర్ స్పందించి, అధికారులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

బోయినపల్లి పాఠశాలపై డీఈవోకు సమగ్ర నివేదిక

- నిఘా పెట్టాలని ఎస్ఐకి విజ్ఞప్తి
- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

మూత పడిన పాఠశాలపై నిఘా పెట్టాలని ఎస్ఐకి విజ్ఞప్తి చేస్తున్న ఇన్‌చార్జి ఎంఈవో శ్రవన్‌కుమార్

బోయినపల్లి, జనవరి 4 : బోయినపల్లిలో మూత పడిన ప్రభుత్వ పాఠశాలపై మండల ఇన్‌చార్జి ఎంఈవో శ్రవన్‌కుమార్ జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్ రెడ్డికి సమగ్ర నివేదిక పంపించారు. శనివారం 'నమస్తే తెలంగాణ'లో 'సరస్వతీ నిలయం.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డ' అనే శీర్షిక ప్రచురితమైన కథనానికి జిల్లా విద్యాధికారి స్పందించి, ఇన్‌చార్జి ఎంఈవోను నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ మేరకు మండల ఇన్‌చార్జి ఎంఈవో స్పందించి, బోయినపల్లిలో మూత పడిన ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, పరిశీలించారు. ఈ మేరకు 2019లో విద్యార్థులు లేక మూత పడిందని, ఉన్నతాధికారుల ఆదేశం మేరకు.. ప్రభుత్వ దవాఖానకు, మిషన్ భగీరథ వారు ఉపయోగించుకునేందుకు రెండు గదులు ఇచ్చినట్లు తెలిపారు. వారు జనవరి 3న ఖాళీ చేసి, విద్య శాఖకు అప్పగించినట్లు తెలిపారు. ఈ మేరకు డీఈవోకు సమగ్ర నివేదిక పంపించినట్లు తెలిపారు. అనంతరం బోయినపల్లి ఎస్ఐ పృథ్వీదర్ గౌడును కలసి మూసివేసిన బోయినపల్లి ప్రభుత్వ పాఠశాలపై నిఘా పెట్టాలని కోరుతూ లేఖ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

రుద్రంగి, జనవరి 4 : మండలకేంద్రంలో హెచ్‌టీ లైన్ రోడ్ వైనింగ్ మెయింటనెన్స్ కారణంగా ఆదివారం రుద్రంగిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని, సెస్ ఏఈ కుమారస్వామి శనివారం ప్రకటనలో తెలిపారు. హెచ్‌టీ లైన్ రోడ్ వైనింగ్ మెయింటనెన్స్‌తో ఉదయం 10.30 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

వీర్నపల్లి, జనవరి 4 : మండలంలోని అడవిపదిరలో నేడు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ ఎడ్ల సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, అరుణోదయ కళాబృందం రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు హాజరు అవుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని అధికారులు, అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమాజ రక్షణ కోసమే పోలీసులు

చందుర్తి, జనవరి 4 : సమాజ రక్షణ కోసమే పోలీసులని సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీసులు మీకోసం అనే కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరగాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలన్నారు. ఎస్సై అంజయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కొండా సోదరులపై కేసు

వేములవాడ, జనవరి 4: డబ్బులు తీసుకొని భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందుల గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న కొండా దేవయ్య, కొండా నరసయ్య అనే ఇద్దరు వ్యక్తులపై వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ శనివారం ప్రకటనలో తెలిపారు. మారుపాక గ్రామానికి చెందిన గడ్డి నాగరాజు, బచ్చు వంశీకృష్ణ అనే వ్యక్తులు వేములవాడ పట్టణానికి చెందిన దేవయ్య, నర్సయ్య సోదరుల దగ్గర ఒక ఎకరం ఇరవై గుంటల భూమి కొనుగోలు కోసం మూడు కోట్ల ఐదు లక్షలు రూపాయలు చెల్లించారని, అయితే దేవయ్య, నరసయ్య ఒక ఎకరం భూమి మాత్రమే రిజిస్ట్రేషన్ చేశారని, మిగతా 20 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని ఎన్నిసార్లు అడిగినా చేయలేదని, పైగా తమను బెదిరిస్తున్నారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. వారిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

భూ పరీక్షలు నిర్వహించుకోవాలి

మట్టినమూనాలో పాల్గొన్న రైతులు, అధికారులు

వేములవాడ రూరల్, జనవరి 4: రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని ఏవో సాయికృష్ణ సూచించారు. శనివారం వేములవాడ పట్టణంలోని కోనాయపల్లి గ్రామంలో మట్టినమూనా తీసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజు, రైతులు పాల్గొన్నారు .

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

ఎల్లారెడ్డిపేట, జనవరి 4: బుగ్గరాజేశ్వర తండాకు చెందిన దరావత్ తిరుపతికి మంజూరైన రూ. 60 వేల చెక్కును బీఆర్ఎస్ నాయకుడు అజ్మీరా తిరుపతినాయక్ శుక్రవారం అందజేశారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సురేశ్, నాయకులు దేవేందర్, బాలు, రాములు తదితరులు ఉన్నారు.

రాజన్నపేటలో ఫుడ్ ఫెస్టివల్

ఎల్లారెడ్డిపేట, జనవరి 4: రాజన్నపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం 60 మంది విద్యార్థులు పలు రకాల తినుబండారాలు వండి తీసుకొచ్చారు. దీంతో విద్యార్థులకు వంట పనిపై అవగాహన ఏర్పడుతుందని అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంజుల అన్నారు. ఇక్కడ ప్రధా నోపాధ్యాయులు శ్రీధర్ ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- డీపీవో కార్యాలయంలో యోగా శిక్షణ

యోగా చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, జనవరి 4 : నిత్యం యోగాసాధన చేయడంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై పట్టువస్తుందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు.. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులకు, సిబ్బందికి నిర్వహించిన యోగా శిక్షణలో పాల్గొని, మాట్లాడారు. ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలమని, కాగా, యోగా చేయడం దినచర్యలో భాగంచేసుకోవాలని సూచించారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఐ మధుకర్, రమేశ్, ఎస్ఐలు ఉన్నారు.

గల్ఫ్‌లో మొర్రాయిపల్లె వాసి మృతి

దేవేందర్ (ఫైల్)

ముస్తాబాద్, జనవరి 4 : కుటుంబ పోషణ కోసం గల్ఫ్‌కు వెళ్లిన వలసి జీవి గుండెపోటుతో మృతి చెందడంతో మండలంలోని మొర్రాయిపల్లె గ్రామంలో విషాదం నెలకొంది. మండలంలోని మొర్రాయిపల్లెకు చెందిన గుండం అంజయ్య, స్వరూప దంపతుల కుమారుడు గుండం దేవేందర్ (40) బతుకు దెరువు కోసం కొన్నేళ్లుగా దుబాయ్‌కి వెళ్లి వచ్చాడు. ఇటీవల నాలుగు మాసాల క్రితం తిరిగి దుబాయ్ వెళ్లి అల్కుసులో ఉంటున్న దేవేందర్‌కు శుక్రవారం రాత్రి చాతిలో నొప్పిరావడంతో ఆయన నివాసం ఉంటున్న భవనం నుంచి కిందికి దిగుతూ కుప్పకులి పోయినట్లు, దవాఖాన కు తరలించే లోపే మృతి చెందినట్లు అక్కడి అతడి మిత్రులు ఫోన్ ద్వారా సమాచారం అందించారని, కుటుంబసభ్యులు తెలిపారు. సమాచారం అందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడికి భార్య రజిత కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని స్వగ్రా మం రప్పించేందుకు సహకరించాలని గ్రామస్తులు ప్రజాప్రతినిధులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మద్యం పట్టివేత

ఎల్లారెడ్డిపేట, జనవరి 4 : మండలకేంద్రంలోని సాయిబాబా గుడి దగ్గర గల కిరాణా దుకాణంలో ఓ వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్నందుకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. శనివారం అందుకు సంబంధించిన వివరాలందించారు. కిరాణా దుకాణంలో మద్యం విక్రయిస్తున్నాడనే సమాచారంతో పోలీసులు తనిఖీ చేయగా, రూ. 27 వందల విలువైన మద్యం లభించింది. సదరు మద్యం బాటిళ్లను సీజ్ చేసి, దుకాణం నడుపుతున్న మండల కేంద్రానికి చెందిన అంగూరి బుచ్చయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ చెప్పారు.

పుస్తక పఠనంతో జ్ఞానం : డాక్టర్ పద్మావతి

లైబ్రేరియన్ అనితకు పుస్తకాలను అందజేస్తున్న వైద్య దంపతులు

వేములవాడ, జనవరి 4 : గూగుల్ సెల్‌ఫోన్లలో చదివే చదువుల కన్నా పుస్తకాల ద్వారా చదవడం చాలా ఉపయోగకరమని, విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటామని డాక్టర్ పద్మావతి-నాగరమేశ్ దంపతులు సూచించారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయానికి శనివారం రెండోదఫా రూ. 20వేల విలువైన పుస్తకాలను లైబ్రేరియన్ అనిత చేతుల మీదుగా పాఠకులకు అందజేశారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ అనిత మాట్లాడుతూ ఇటీవల నూతనంగా నిర్మాణం పూర్తిచేసుకున్న గ్రంథాలయంలో పూర్తిస్థాయి పుస్తకాలు లేవని, ఎవరైనా వైద్య దంపతుల మాదిరిగానే పుస్తకాలు డొనేట్ చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పుస్తకప్రియులు వైద్య దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

సామర్థ్యాలను వెలికితీసేందుకు ప్రతిభా పాటవ పరీక్షలు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న బాధ్యులు

తెలంగాణ చౌక్, జనవరి 4 : విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికి తీసేందుకు ప్రతిభా పాటవ పరీక్షలు ఉపయోగపడతాయని హెచ్ఎం భాగ్యరేఖ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టాలెంట్ టెస్టును నిర్వహించారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు శ్రద్ధంగా చదవి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రతిభ చూపిన తొమ్మిది మంది విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు రవి, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఫీల్డ్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

శ్రీ కృష్ణవేణి విద్యార్థులు ఫీల్డ్ విజిట్

తెలంగాణ చౌక్, జనవరి 4 : పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు బాబుజగ్జీవన్ రామ్ అగ్రికల్చర్ కళాశాలలో శనివారం ఫీల్డ్ విజిట్ చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజురెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు యూనివర్సిటీలో వివిధ రకాల వ్యవసాయ పరిశోధనలకు సంబంధించిన అనేక విషయాలను ప్రొఫెసర్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా అవగాహన పెంపొందుతుందని వివరించారు. అకాడమిక్ ఇన్‌చార్జి షాహిద్, ప్రణవి, రజని, వెంకన్న, నవీన్ ఉన్నారు.

డాక్యుమెంట్ రైటర్ అరెస్టు

చందుర్తి, జనవరి 4: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల రమేశ్ డాక్యుమెంట్ రైటర్‌ను శనివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించి నట్లు ఎస్ఐ అంజయ్య తెలిపారు. డిసెంబర్ 10న నర్సింగాపూర్ గ్రా మానికి చెందిన జాగిరి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. జాగిరి మానస, జాగిరి పరషురాంను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలిం చారు. అదే కేసులో పరారీలో ఉన్న నేరెళ్ల రమేశ్ కోర్టులో లొంగిపోగా, న్యాయస్థానంలో రమేశ్‌ను జైలుకు తరలించినట్లు తెలిపారు. అలాగే చందుర్తి గ్రామానికి చెందిన లింగాల వజ్రవ్వకు చెందిన ఇంటిని ఆమె సోదరుడు చింతకుంట మల్లయ్య నర్సింగాపూర్‌లో ఉంటున్న తన కూతురికి అక్రమ రిజిస్ట్రేషన్ చేశార ని, దానికి నేరెళ్ల రమేశ్ సహకరిం చారని ఫిర్యాదు చేయగా, ఆయనపై కేసు నమోదు చేసి, కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఎస్సై అంజయ్య వివరించారు.

ప్రతిభా పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక

ఇల్లంతకుంట, జనవరి 4 : మండలంలోని రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థికే దివ్య రాష్ట్రస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్టును సిరిసిల్లలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారన్నారు. ఆమెను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

కేసు నమోదు

బోయినపల్లి, జనవరి 4 : బోయినపల్లి ఆదర్శ పాఠశాలలో గొడవ చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పృథ్వీదర్ గౌడ్ శనివారం తెలిపారు. ఆదర్శ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు గొడవ పడి కొట్టుకున్న సంఘటనలో విద్యార్థుల తల్లి దండ్రులు పాఠశాల కు వచ్చి గొడవ చేసి, ప్రిన్సిపాల్‌పై దాడి చేశారు. దీంతో ఆయన ఫిర్యా దు మేరకు.. విద్యార్థుల తల్లిదం డ్రులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అభివృద్ధి పనులు ప్రారంభించాలి

సిరిసిల్లలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

- విప్ ఆది శ్రీనివాస్
- రాజన్న ఆలయ అభివృద్ధిపై సమీక్ష

కలెక్టరేట్, జనవరి 4 : వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని విప్ ఆది శ్రీనివాస్ సూ చించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. బద్ది పోచమ్మ ఆలయం రినోవేషన్ పనులు, శివార్చన వేదిక నిర్మాణం, గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి, వేములవాడ- కోరుట్ల, వేములవాడ వట్టెంల రోడ్డు విస్తరణ పనులు, మూడో బ్రిడ్జి నుంచి రాజేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు విస్తరణ పనులు, భక్తులకు ఆధునిక వస్తువుల కల్పన, అన్నదానం భవన్ నిర్మాణం, అంబేద్కర్ జంక్షన్, జయవరం లేఔట్ అభివృద్ధి వంటి సుమారు రూ.199.49 కోట్ల విలువ గల పనులపై ప్రభుత్వ విప్ సమీక్షించి, పలు సూచనలు చేశారు. సంక్రాంతి నాటికి అన్నదాన భోజన హాల్, సమావేశ మందిరంలో నూతన ఫర్నీచర్ అందుబాటులో తీసుకుని రావాలని ఆదేశించారు. ఆలయ విస్తరణకు సంబంధించిన డీపీఆర్ పనులు నెలాఖరు నాటికి, అన్నదాన సత్ర భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే అందించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గుడి చెరువు దగ్గర చేపట్టిన అభివృద్ధి పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, వేములవాడ దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందించడమే లక్ష్యం

వేములవాడ రూరల్, జనవరి 4: విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడలోని అయ్యప్ప ఆలయం వద్ద మైనార్టీ పాఠశాల విద్యార్థులకు కాస్మోటిక్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమి టీ చైర్మన్ రొండి రాజు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం

చందుర్తి, జనవరి 4: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం లోని రైతు వేదికలో 53 లక్షల 6 వేల విలువైన 53 మంది లబ్ధిదారులకు కల్యా ణ లక్ష్మి, షాదీ ముబారాక్ చెక్కులను, రూ. 16 లక్షల 78 వేల విలువ గల 52 సీఎం సహాయనిది చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

విద్యార్థినులకు వైద్య పరీక్ష చేస్తున్న వైద్యసిబ్బంది

ఇల్లంతకుంట, జనవరి 4 : మండలకేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో శనివారం రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థునులకు వైద్య పరీక్షలు చేశామని ప్రమోద అన్నారు. ఈ సందర్భంగా ప్రమోద మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు సహకారంతో కళాశాలలోని 240 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్టు అర్చన, ఏఎన్ఎం రేణుక, ఆశ కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

ముస్తాబాద్, జనవరి 4: మండల కేంద్రంలోని ఎరువులు దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అనూష శనివారం తనిఖీ చేశారు. యాసంగి సీజన్‌కు ఎరువులు ఇబ్బంది లేకుండా ఉండేందుకు స్టాక్ రిజిస్టర్‌ను, పరిశీలించి, వివరాలు సేకరించినట్లు ఆమె తెలిపారు. యాసంగి సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు ఎరువులను విక్రయించాలని రైతులకు రసీదులు ఇవ్వాలని సూచించారు. మండలంలో రెండు సహకార సంఘాలు, ఇతర ఎరువుల దుకాణాలను పరిశీలించి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి అనూష

రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యం

ముస్తాబాద్ జనవరి 4 : మార్కెట్ యార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే పాలకవర్గ లక్ష్యమని ముస్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి పేర్కొన్నారు. పోతుగల్ ఏఎంసీ కార్యాలయంలో శనివారం జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. మార్కెట్ యార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారని పేర్కొన్నారు. వానకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని సహకార సంఘా లు, మహిళా సంఘాల సహకారంతో రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరించినట్లు తెలిపారు. మార్కెట్ యార్డులో సీసీ కల్లాలు డ్రైనేజీ కవర్ షెడ్డు కమ్ రూములు కూలిన ప్రహరీ నిర్మాణం, స్వాగత తోరణం ఎడ్ల బండితో కూడిన రైతు విగ్రహం తాగునీరు కోసం బోరు పైప్‌లైన్ నిర్మాణాలకు సభ్యులు తీర్మానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి ము స్తాబాద్ సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్రెడ్డి, డైరెక్టర్లు బొప్పా శంకర్, కదిరే సత్యం గౌడ్, బద్దిపడగ ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్, లకావత్ మున్నా, రాజ య్య, నల్ల బుచ్చ య్య, సారగుండ రా ములు, యాదగిరిరెడ్డి, సుధాకర్ రావు, కార్యదర్శి హరినాథ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీకి నూతన భవనం నిర్మించాలి

రుద్రంగి, జనవరి 4 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావ్యవస్థలో ఉండడంతో నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎస్ఎఫ్ఐ సభ్యులు వెళ్లి విద్యార్థులో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు భయాందోళనతో చదువుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. నూతన భవనం నిర్మించాలని పలు మార్లు విన్నపించినా పట్టించుకోలే దన్నారు. ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షుడిగా మణిదీప్, గర్ల్స్ కన్వీనర్‌గా అక్షయను ఎన్నుకున్నారు.